RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 సోమవారం15 జులై 2024 పేజీలు : 6 Digital Edition

## త్వరలో జియో సౌండ్ బాక్స్

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**

కొద్ది కాలంలోనే జియో ఉన్నత శిఖరాలకు చేరుకుంది. టెలికాం మార్కెట్ లోకి అడుగుపెట్టిన తర్వాత ముఖేష్ అంబానీ మరికొద్ది రోజుల్లో యూపీఐ మార్కెట్ లోకి కూడా అడుగుపెట్టబోతున్నారు. . ముఖేష్ అంబానీ త్వరలో జియో సౌండ్ బాక్స్ ని ప్రారంభించబోతున్నారు. మీరు ఈ సౌండ్ బాక్స్ లో అనేక సేవలను పొందుతారు. ఇక్కడ విశేషమేమిటంటే., దీని సహాయంతో మీరు ఎక్కడైనా చెల్లింపు చేయగలరు. ఇది పేటీఎం సౌండ్ బాక్స్ లాగా పని చేస్తుంది.ఇకపోతే ఇప్పటికే మీకు జియో సౌండ్ బాక్స్ ఎప్పుడు వస్తుందనే ప్రశ్న వచ్చే ఉంటుంది. అయితే దీనికి సంబంధించి కంపెనీ ఎలాంటి అప్డేట్స్ ఇవ్వలేదు. అయితే అతి త్వరలో మార్కెట్ లోకి రాబోతోందన్న విషయం మాత్రం తెలిసింది. మీరు యూపీఐ చెల్లింపు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే మీరు జియో పేమెంట్ యాప్ని ఉపయోగించవచ్చు. ఈ యాప్ సహాయంతో చెల్లింపు చేయడం ద్వారా మీరు ఎలాంటి అదనపు చెల్లింపు చేయాల్సిన అవసరం లేదు. ఇది మీకు చాలా మంచి ఎంపిక అని భావించవచ్చు. యాప్ యొక్క సబ్స్క్రిప్షన్ కూడా జియో ద్వారా వినియోగదారులకు అందించబడుతుంది. దీని తర్వాత మీరు జియో యాప్ లను ఉపయోగించడం సులభం అవుతుంది.




## చరిత్ర సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీ..

### 100 మిలియన్లు దాటిన ఫాలోవర్ల సంఖ్య..

**మన సాక్షి గొంతుక డెస్క్:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ క్రేజ్ నానాటికీ పెరుగుతోంది.. అటు రాజకీయాలైనా.. ఇటు సోషల్ మీడియా అయినా.. తగ్గేదేలే అంటూ మోదీ దూసుకెళ్తున్నారు. ఇప్పటికే.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాప్ లో ఉన్నారు. ఏ దేశాధినేతకు లేనంత క్రేజ్.. భారత ప్రధానమంత్రికి నానాటికి పెరుగుతుండటం అంతర్జాతీయంగా ఆసక్తికరంగా మారింది



## స్పందించిన డొనాల్డ్ ట్రంప్

మన సాక్షి గొంతుక డెస్క్:

ఎన్నికల ర్యాలీలో తన మీద జరిగిన కాల్పులపైఅమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారిగా స్పందించారు. ‘ఊహించనిది జరగకుండా ఆ దేవుడు మాత్రమే కాపాడాడు. అమెరికన్లందరూ ఒక్కటి కావాలి. ధృడనిశ్చయంతో నిలబడాలి. చెడు విజయం సాధించకుండా అడ్డుపడాలి’అని పిలునిచ్చారు. ఉదయం సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ట్రూత్సషల్లో ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. కాగా, శనివారం సాయంత్రం పెన్సిల్వేనియాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతుండగా ట్రంప్పై దుండగుడు కాల్పులు జరిపాడు.



ఈ కాల్పుల్లో ట్రంప్ చెవికి బుల్లెట్ గాయమై రక్తం చిందింది. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది కాల్పులు జరిపిన దుండగుడిని మట్టుబెట్టి ట్రంప్ను అక్కడి నుంచి తరలించారు. ఘటన తర్వాత ట్రంప్ తన ప్రైవేట్ విమానం ట్రంప్ ఫోర్స్ నుంచి దిగుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.



## అతి విశ్వాసం దెబ్బ తీసింది

**మన సాక్షి గొంతుక డెస్క్:**

రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల్లో భాజపాకు దక్కిన ఫలితంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గెలుపుపై అతి విశ్వాసం పెట్టుకోవడం కాషాయ పార్టీ ఆశలను దెబ్బ తీసిందన్నారు. మునుపటి ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని మాత్రమే పొందగలిగిందన్నారు. భాజపా వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు.“ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భాజపా సమర్థవంతంగా పని చేసింది. 2014 నుంచి ఇటీవల జరిగిన ఎన్నికల (కేంద్ర, రాష్ట్రాల్లో జరిగిన ఆయా ఎన్నికలు) వరకు ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొన్నాం. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా.. అదే ఓట్ల శాతంతో 2024లో మరోసారి విజయం సాధించింది. కానీ, ఈ సారి గణనీయమైన మార్పు వచ్చింది. మునుపటి ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని భాజపా పొందినప్పటికీ.. విపక్షాలకు ఓట్ల శాతం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గెలుపుపై అతి విశ్వాసమే దీనికి కారణమైంది అనడంలో సందేహం లేదు” అని యోగి పేర్కొన్నారు.

## ప్రభుత్వాన్ని పడగొడతా అన్నారు

### అడ్రస్ లేకుండా పోయారు



### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక డెస్క్::తెలంగాణలో మా ప్రభుత్వాన్ని పడగొడతామని కామెంట్స్ చేసిన వాళ్లు అడ్రస్ లేకుండా పోయారని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు . ఇదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్లో ఎమ్మెల్యేల చేరికపై రేవంత్ తొలిసారిగా స్పందించారు.సీఎం రేవంత్ ఆదివారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు మా ప్రభుత్వాన్ని పడగొడతామన్నారు. మూడు నెలలు కూడా ఈ ప్రభుత్వం ఉండదన్నారు. మా పని అయిపోయిందన్న వాళ్లు ఇప్పుడు కనిపించకుండా పోయారు. వారంతా ఎక్కడున్నారు. వాళ్ల పార్టీలో ఎవరు ఉన్నారు.. ఎవరు లేరో అని లెక్కలు చూసుకుంటున్నారు అని ఎద్దేవా చేశారు.సమయంలో మా పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు ఇచ్చేందుకు నా దగ్గర ఏమీ లేదు. ఒక్క అంగీ, లాగు తప్ప. మా ప్రభుత్వ ఆలోచనా విధానం, అభివృద్ధి చూసే వారంతా కాంగ్రెస్లో చేరుతున్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని పడగొడతామని చెబుతుంటే.. మరోవైపు ప్రభుత్వాన్ని మేం నిలబెడతామని ఎమ్మెల్యేలు పార్టీలో చేరుతున్నారని అన్నారు.

## ప్రజాభవన్ లో బోనాల సందడి

మన సాక్షి గొంతుక డెస్క్::

ఆషాఢ మాసం సందర్భంగా ప్రజాభవన్లోని నల్లపోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిసున్నారు. అయితే.. ఈ ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి సీఎం, డిప్యూటీ సీఎం బోనం సమర్పించుకున్నారు. అనంతరం ప్రజా భవన్ నుంచి.. అబ్దుల్లాపూర్ మెట్కు సీఎం రేవంత్ బయలుదేరి వెళ్లారు.



# ఫ్రీ ఐ చెకప్ క్యాంప్ ప్రారంభోత్సవం...

**ముఖ్యఅతిథిగా షామీర్పేట్ హనుమంతరావు...**

**మన సాక్షి గొంతుక / మల్లంపేట్ / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లి మెల్లి సురేష్...**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ గ్రామం ఆకాష్ లేఔట్ లో నిర్వహించిన ఫ్రీ ఐ చెకప్ క్యాంపు ను స్థానిక కౌన్సిలర్ బిఆర్ఎస్ నేత షామీర్పేట్ సంధ్యహనుమంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు మాట్లాడుతూ.. మానవ మునుగడ సాగేది కంటిచూపుతోటేనని కంటి చూపు క్షీణించిన వారు ఈ క్యాంపులో భాగస్వాములై పరీక్షలు చేయించుకొని కంటి చూపుని మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న కాలనీవాసులకు హనుమంతరావు అభినందనలు తెలిపారు. కాలనీ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి,మహేందర్, చిన్నపరెడ్డి,రామకృష్ణ, సత్య,అచ్యుత్,శ్రీరామ్,శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**అందించిన కోడూరు శివకుమార్ గౌడ్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో ద్యాగారి యాదగిరి(75) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను మానవత దృక్పథంతో కోడూరు శివకుమార్ గౌడ్ 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఎవరూ లేని ప్రతి పేదింటి వారికి సాయం చేస్తున్న కోడూరు శివకుమార్ గౌడు ను గ్రామస్తులందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప్పరి రఘుపతి ,ఉప్పరి యాదగిరి, చెవిటి రామయ్య, తాడిచెట్టు భాస్కర్, గోన గళ్ళ మాతయ్య, గోనగాళ్ల జగతి, ఉప్పరి సత్తయ్య, నాలుగు గాళ్ల స్వామి, మరియు కులస్తులందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో

# 5 శాతం వికలాంగులకు కేటాయించాలి.

**వికలాంగుల ఉద్యోగ నియామకాల ల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి**

**వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలి.**

**ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా 3 వ మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడు కరువునెల్లి వెంకట్**

మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ కేంద్రంలోని బుగ్గరెడ్డి కాంప్లెక్స్లో రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 3వ మహాసభల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... నేటి సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ 3016 నుండి 6016 వరకు పెంచాలని, అదేవిధంగా బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ... 40% నుండి 100% ఉన్న దివ్యాంగులకు పెండింగ్ లో ఉన్న పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ..వికలాంగుల ఉద్యోగ నియామకాలల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని,వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల కోసం ఉద్యమం చేస్తమని ఎన్పి ఆర్డి రాష్ట్ర అధ్యక్షుడు కే.వేంకట్ హెచ్చరించారు.దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని, ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని , నిధుల పర్యవేక్షణ చేయడంలో వికలాంగుల సంక్షేమ శాఖ విఫలం చెందుతుందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడించిందన్నారు .ఆర్థిక సంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడం ద్వారా లబ్ధిదారులకు అందకుండా పోతున్నాయి. వికలాంగుల పెన్షన్ నిధులను ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి అనేక పథకాల ప్రచారానికి వినియోగిస్తున్నారు. జమ్మూకాశ్మీర్, గోవా, బీహార్ రాష్ట్రాలలో 2.83 కోట్లు ప్రభుత్వ ప్రచారం కోసం వినియోగించారని కాగ్ నివేదిక వెల్లడించింది.ప్రపంచ జనాభాలో 16% మంది వికలాంగులు ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది .దేశంలో 10-15 శాతం మంది వికలాంగులు ఉన్నారని అంచనా.పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా వికలాంగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ పర్సన్ విత్ డిజేబులిటీ 2021- 22 వార్షిక రిపోర్ట్ ప్రకారం 67,09,894 మందికి యూడిఐడి కార్డులు జారీచేసింది.దేశవ్యాప్తంగా 1,74,25,094 మందికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయితే 67.09 లక్షల మందికి యూడిఐడి కార్డులు జారీ చేసినారు. పాఠశాలలకు వెళుతున్న వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు ప్రతి ఐదేండ్లకు ఒకసారి సర్వే చేయాలని 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 17( ఏ) పేర్కొందని అన్నారు.కానీ దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి సర్వేలు చేయడం లేదు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల ద్వారా వికలాంగుల వివరాలను గ్రామ స్థాయిలో సేకరిస్తే వికలాంగుల సమగ్ర సమాచారం సేకరించాలని డిమాండ్చేశారు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు లోపం ఉందని సుప్రీం కోర్ట్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు. 2011నుండి కేంద్ర ప్రభుత్వం పెన్షన్ లలో 300 రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, 300రూపాయలతో ఎట్లా బ్రతుకుతారని ప్రశ్నించారు. ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న వికలాంగుల పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల విద్యా పట్ల కేంద్ర ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదన్నారు. వికలాంగులలో విద్య అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలులో ఉన్న వాటి అమలు పట్ల ఎందుకు శ్రద్ధ లేదని అన్నారు. వికలాంగుల విద్య కోసం ప్రత్యేక విద్యా పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కోసం అమలులో ఉన్న నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, అంటీజం యాక్ట్ వంటివి అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగ రేడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులు ఉన్నారు. తెలంగాణ దిశబ్లెడ్ స్టడీ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగులున్నారు.రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నవి.రాష్ట్ర ప్రభుత్వం కులాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజంలో అత్యంత వెనుకబడిన వికలాంగులకు ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు సకాలంగుల సంక్షేమం కోసం అనేక కొత్త పథకాలు ప్రకటిస్తున్నారని కానీ వికలాంగుల కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ 6000 పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం, శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని,2016 %ర్రాఔణ% చట్టం అమలు కోసం, నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్స్ అమలు కోసం అసెంబ్లీలో చట్టం చేయలని డిమాండ్ చేశారు.2016 ఆర్పిడబ్ల్యుడి చట్టం అమలుకు కో ఆర్డినేషన్ కమిటీలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదన కార్యదర్శి జేర్కొని రాజు జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ జిల్లా సహయ్య కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ అబ్దుల్లా పుర్ మెట్టు మండల అధ్యక్షుడు అంతటి మహేష్ గౌడ్ మంచాల మండల నాయకులు బాల్ రాజ్ శంకర్పల్లి అధ్యక్షుడు కసాల యదయ్య చెవేళ్ళా అధ్యక్షుడు బోడ శ్రీనివాస్ మోయినబాద్ మండల అధ్యక్షుడు ఎరపుల జానయ్య ఇబ్రహీంపట్నం మండల నాయకులు కాకి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జంగిటి విద్యానాథ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, గంగాపూర్ గ్రామములో గుండోజులక్ష్మి మృతిచెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్న విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పార్టీ మండల నాయకులు బందారం క్రాంతి కుమార్ ద్వార కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అడగగానే ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యానాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు ఉమాపతి, నరసింహులు,శ్రీహరి,గాల్ రెడ్డి,రాములు,సుదర్శన్,సాంబయ్యమల్లయ్య,సత్తయ్య,భద్రయ్య పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# 45 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

1978-1980 ఇంటర్మీడియట్ కలిసి చదువుకున్న మిత్రులు శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో కలుసుకున్నారు.ఈదులకంటి ప్రతాప్ రెడ్డి,నవుల్పూరి శంకర్,చాడగొండ నర్సి రెడ్డి, ఇర్రి లక్షమా రెడ్డి ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో డాక్టర్ ప్రభాకర్, ఏం పీ డీ ఓ.ఆంజనేయులు,వంగా జీవన్ రెడ్డి, లక్షమ రెడ్డి,అంచురి రమేష్, వంగా సురేందర్ రెడ్డి , రాజ శేఖర్ రెడ్డి,రాజేశం,రాం మూర్తి ,మరియు 50 మంది మిత్రులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గుర్తులు గుర్తుచేసుకొని సంతోషించారు.



# ప్రభుత్వ పథకాల్లో 5శాతం వికలాంగులకు కేటాయించాలి

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
వికలాంగుల ఉద్యోగ నియామకాల ల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి
వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలి.
ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా 3 వ మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడు కరువునెల్లి వెంకట్
మన సాక్షి గొంతుక /జులై 14/రంగా రెడ్డి జిల్లా బ్యూరో









రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ కేంద్రంలోని బుగ్గరెడ్డి కాంప్లెక్స్లో రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 3వ మహాసభల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కిని రాజు, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... నేటి సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ 3016 నుండి 6016 వరకు పెంచాలని, అదేవిధంగా బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ... 40% నుండి 100% ఉన్న దివ్యాంగులకు పెండింగ్ లో ఉన్న పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ..వికలాంగుల ఉద్యోగ నియామకాలల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని,వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల కోసం ఉద్యమం చేస్తమని ఎన్పి ఆర్డి రాష్ట్ర అధ్యక్షుడు కే.వేంకట్ హెచ్చరించారు.దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని, ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని , నిధుల పర్యవేక్షణ చేయడంలో వికలాంగుల సంక్షేమ శాఖ విఫలం చెందుతుందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడించిందన్నారు .ఆర్థిక సంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడం ద్వారా లబ్ధిదారులకు అందకుండా పోతున్నాయి. వికలాంగుల పెన్షన్ నిధులను ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి అనేక పథకాల ప్రచారానికి వినియోగిస్తున్నారు. జమ్మూకాశ్మీర్, గోవా, బీహార్ రాష్ట్రాలలో 2.83 కోట్లు ప్రభుత్వ ప్రచారం కోసం వినియోగించారని కాగ్ నివేదిక వెల్లడించింది.ప్రపంచ జనాభాలో 16% మంది వికలాంగులు ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది .దేశంలో 10-15 శాతం మంది వికలాంగులు ఉన్నారని అంచనా.పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా వికలాంగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ పర్సన్ విత్ డిజేబులిటీ 2021- 22 వార్షిక రిపోర్ట్ ప్రకారం 67,09,894 మందికి యూడిఐడి కార్డులు జారీచేసింది.దేశవ్యాప్తంగా 1,74,25,094 మందికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయితే 67.09 లక్షల మందికి యూడిఐడి కార్డులు జారీ చేసినారు. పాఠశాలలకు వెళుతున్న వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు ప్రతి ఐదేండ్లకు ఒకసారి సర్వే చేయాలని 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 17( ఏ) పేర్కొందని అన్నారు.కానీ దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి సర్వేలు చేయడం లేదు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల ద్వారా వికలాంగుల వివరాలను గ్రామ స్థాయిలో సేకరిస్తే వికలాంగుల సమగ్ర సమాచారం సేకరించాలని డిమాండ్చేశారు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు లోపం ఉందని సుప్రీం కోర్ట్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు. 2011నుండి కేంద్ర ప్రభుత్వం పెన్షన్ లలో 300 రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, 300రూపాయలతో ఎట్లా బ్రతుకుతారని ప్రశ్నించారు. ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న వికలాంగుల పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల విద్యా పట్ల కేంద్ర ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదన్నారు. వికలాంగులలో విద్య అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలులో ఉన్న వాటి అమలు పట్ల ఎందుకు శ్రద్ధ లేదని అన్నారు. వికలాంగుల విద్య కోసం ప్రత్యేక విద్యా పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కోసం అమలులో ఉన్న నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, అంటీజం యాక్ట్ వంటివి అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగ రేడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులు ఉన్నారు. తెలంగాణ దిశబ్లెడ్ స్టడీ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగులున్నారు.రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నవి.రాష్ట్ర ప్రభుత్వం కులాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజంలో అత్యంత వెనుకబడిన వికలాంగులకు ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు సకాలంగుల సంక్షేమం కోసం అనేక కొత్త పథకాలు ప్రకటిస్తున్నారని కానీ వికలాంగుల కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ 6000 పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం, శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని,2016 %ౡాఔణ% చట్టం అమలు కోసం, నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్స్ అమలు కోసం అసెంబ్లీలో చట్టం చేయలని డిమాండ్ చేశారు.2016 ఆర్పిడబ్ల్యుడి చట్టం అమలుకు కో ఆర్డినేషన్ కమిటీలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదన కార్యదర్శి జేర్కొని రాజు జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ జిల్లా సహాయ్య కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ అబ్దుల్లా పుర్ మెట్టు మండల అధ్యక్షుడు అంతటి మహేష్ గౌడ్ మంచాల మండల నాయకులు బాల్ రాజ్ శంకర్పల్లి అధ్యక్షుడు కసాల యదయ్య చెవేళ్ళా అధ్యక్షుడు బోడ శ్రీనివాస్ మోయినబాద్ మండల అధ్యక్షుడు ఎరపుల జానయ్య ఇబ్రహీంపట్నం మండల నాయకులు కాకి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## భారత్ డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా వి జగదీశ్వర్ గౌడ్ శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వరరావు....



మనసాక్షి/గొంతుక/కూకట్పల్లి ప్రతినిధి/విఠల్/జులై14:

కూకట్పల్లి డివిజన్ వివేకానంద నగర్ పరిధిలో భాగ్యనగర్ కాలనీ నందు భారత్ డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ ను శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్శ్రీ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలని మనం చేసే ప్రతి పనిలో నలుగురికి ఉపాధి అవకాశాలు అందించేలా మనం వేసే ప్రతి అడుగు ముందుకు సాగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పాలమూరులోజగన్నాథ రథయాత్ర ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

మన సాక్షి గొంతుక /జులై 14/తెలంగాణ బ్యూరో



మహబూబ్ నగర్ టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవ వేడుకలు,వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే . అరుణమ్మ- ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని లంచనంగా ప్రారంభించిన ఎంపీ డీకే అరుణమ్మ ఆకట్టుకున్న భక్తుల ఆటపాటలు, స్పెషల్ ఎట్రాక్షన్ గా చిరతల ఆటలు- జై జగన్నాథ మహారాజ్ నమ స్మరణలతో మర్మోగిన టీటీడీ కల్యాణ మండపం పరిసర ప్రాంతాలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, చిన్నారులు, మహిళలు



## అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు



మన సాక్షి గొంతుక /జులై 14/తెలంగాణ బ్యూరో

: ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో జరుగుతున్న బోనాల ఉత్సవాలలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హాజరయ్యారు.ఈ బోనాల ఉత్సవాలలో మన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ విద్యార్థులు 2008 -2010 బ్యాచ్ విశ్వ వికాస్ కళాశాలలో చదివిన

విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
14 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు
మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో )



జడ్చర్ల పట్టణంలోని విశ్వ వికాస్ కళాశాలలో చదివిన ఇంటర్మీడియట్ విద్యార్థులు 2008 -2010 బ్యాచ్ విద్యార్థులంతా 2024జులై 14/ఆదివారము ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 14 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.నేడు ఎక్కడెక్కడో స్థిరపడ్డ విద్యార్థిని,విద్యార్థులు అందరూ కూడా జడ్చర్ల పట్టణంలోని రిసార్ట్స్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ రోజుల్లో తము గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆనాడు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు వి.జానకి రాముగౌడ్,వీరన్న, యాదగిరి పాల్గొన్నారు. కార్యక్రమం పూర్తిగా అంగరంగ వైభవంగా కొనసాగింది. ఒకరినొకరు ఆనందంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సన్మానం చేసినారు.వారు బోధించిన అంశాలను గుర్తుచేసుకొని ఎంతో సంబరపడ్డారు కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు ఘనంగా నిర్వహించారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సరస్వతి,శరత్ యశ్వంత్, రాము, భాను, శివ,హరీష్,భాస్కర్,సరిత అమర్,ఆనంద్ మరియు ఆనాడు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు తమ పిల్లలతో కుటుంబాలతో కలిసి రావడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## గురుపౌర్ణమి కి ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడే



త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులుమన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జూలై 21 వ తేదీ ఆషాఢ మాసం లో వచ్చే గురు పౌర్ణమి ని పురస్కరించుకుని ఆదివారం జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం మండలం లోని న్యాలపోగుల గ్రామం లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి, జనగామ,తొర్రూరు,చేర్యాల కమిటీ ల సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది.గురువులి "గు"ణాతీతుడు అలాగే "రూ"పవర్జితుడు , గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి "గురు" అన్నారు..ఇంకా"గుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు"అని చెప్పవచ్చు.ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకృష్ణుడు) గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాము.పూర్వము "గురువు గుండ్రాయి లాంటి వాడు" సామెత గా అనెడి వారు,ఆది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు.దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి.ఆషాడ మాసం లో చంద్రుడు గుండ్రం గా పెద్ద గా ఉండుట వలన గురు పౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని మాత్రమే జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- భువనగిరి, జనగాం,చేర్యాల,తొర్రర్ కమిటీ సభ్యులు దేవేంద్ర,పంచాంక్షారీ , శంకర్,లక్ష్మీనారాయణ, సాయిరాజ్, అశోక్,ఉపేందర్,లింగస్వామి,శివ రామ కృష్ణ,మధుకర్,కోటి,అక్షయ్, శ్రీరామ్ తారక్,లత,లావణ్య, జయమ్మ,సుకన్య తదితరులు భగవద్గీత ప్రచారం లో పాల్గొన్నారు.

## బీజేవైఎం నాయకులను
## అక్రమ అరెస్టు లు చెయ్యడం సిగ్గుచేటు




### ఆత్మకూర్ మండల అధ్యక్షుడు పైళ్ళ ప్రశాంత్

జులై 14 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రం లో పైళ్ల ప్రశాంత్ మాట్లాడుతూప్రభుత్వం ఏర్పడి 200 రోజుల అయినప్పటికీ ఎలాంటి హామీలు నెరవేర్చాలేని ఈ అసమర్థ ప్రభుత్వం ఎక్కడ పర్యటించాలన్న భయంతో ముందస్తు అరెస్టు లు చేసి పర్యటించే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రాష్ట్ర బీజేవైఎం యువ మోర్చా అంటేనే రేవంత్ రెడ్డి కి వెన్నులో వణుకు వస్తుంది,అందుకే బీజేవైఎం రాష్ట్ర యువమోర్చా ఎలాంటి పిలుపునిచ్చిన ముందుగానే అరెస్టులు చేస్తున్నారు వేరే పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను కొనుక్కోవడం మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మీద లేకపోగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు ఆత్మకూరు మండలం లో అరెస్టు చేసిన బీజేపీ నాయకులు పోలీస్ స్టేషన్ లో నిరసన తెలుపడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్ బీజేవైఎం మండల అధికార ప్రతినిధి పొన్నగాని సూర్య ప్రకాష్ గౌడ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారి సాయి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాలపై ప్రజలకు
## అవగాహన కల్పిస్తున్న ఎస్సై

జులై 14 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు మండల పరిధిలో పల్లెర్ల గ్రామంలో గ్రామ ప్రజలతో ఎస్ ఐ కృష్ణయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మీద యువతకు,ప్రజలకు అవగాహన నిర్వహించారు, డ్రగ్స్ వల్ల ఆరోగ్యం మీద, జీవితాల మీద పడే చెడు ప్రభావాల గురించి వివరించారు.మాదక ద్రవ్యాలు వాడిన మరియు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు,డ్రగ్స్ మీ జీవితాలను నాశనం చేస్తుంది అని యువత వాటికి బానిస కాకుండా మీ బంగారు భవిష్యత్ మీద దృష్టి పెట్టాలని కోరారు,గ్రామంలో అపరిచిత వ్యక్తులు వచ్చిన లేక అపరిచిత వ్యక్తుల దగ్గర నుంచి డ్రగ్స్ సంబంధించిన ఫోన్ కాల్ వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అన్నారు,ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల చేతిలో పడొద్దు అని మీకు అవసరం లేని వాట్సప్ లింక్ లను ఓపెన్ చేయొద్దు అని అన్నారు,అలా ఓపెన్ చేస్తే మీ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉంది అని ప్రజలు ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ నల్లజాన్ కి
## ఘనంగా సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా కేంద్రంలోని దయానిలయం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బాప్టిస్ట్ కన్వెన్షన్స్ ఆధ్వర్యంలో స్త్రీల సమాజపు వారి తెలంగాణ రాష్ట్రంలోని క్రైస్తవ స్త్రీల ఆధ్వర్యంలో యేసుప్రభుని ఆరాధన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు సుమారు 45 సంవత్సరాల క్రీస్తుని ఆరాధిస్తూ ఏసుప్రభుని సేవ చేస్తున్న జనగామ జిల్లా కేంద్రానికి చెందిన మరియు జనగామ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన డాక్టర్ నల్లజాన్ ని వారు చేస్తున్న సేవను గుర్తించి సన్మానించడం జరిగింది.తెలుగు బాప్టిస్ట్ కన్వెన్షన్ స్త్రీల సమాజం వారు 2000 మంది దయనిలయంలో కూడుకొని రెవ డాక్టర్ నల్లజాన్ ను 50 సంవత్సరాల ప్రభువు సేవను గుర్తించి జనరల్ సెక్రటరీ దేజి జాన్ శ్రీమతి షీభ అధ్యక్షులుగా ఉండి తెలంగాణ స్త్రీల సమాజం అంతా కలిసి గొప్ప సన్మానం చేశారు.

## గ్రంథాలయ చైర్మన్
## డాక్టర్ రియాజ్ శుభాకాంక్షలు

జులై 14 మన సాక్షి గొంతుక

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా డాక్టర్ రియాజ్ బాధ్యతలు స్వీకరిస్తున్న



శుభ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్ల అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్ట్ టైం స్వీపర్లను పూర్తి స్థాయిలో మా సేవలను వినియింగించుకొని గ్రంథాలయ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని కోరారుకోరారు.

## ఆరోగ్య విషయంలో పౌరులకు అవగాహన అనివార్యం
### లయన్స్ గవర్నర్ వెంకట్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ జూలై 14:**

ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడం అనివార్యం అని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ వెంకటరెడ్డి అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో సీనియర్ క్లబ్ అద్యక్షుడు వై.సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉచిత మెగా వైద్య ఆరోగ్య పరీక్షా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ మాట్లాడుతూ జనగామ ప్రాంత లయన్స్ క్లబ్ ల సేవా నిరతిని అభినందిస్తూ కొనియాడారు.పట్టణంలోని హైదరాబాదు రోడ్డుకు గల ఏకశిలా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరంలో సాధారణ పరీక్షలతో పాటు ఎముకలు,కీళ్లు,కిడ్నీ, ఊపిరితిత్తులు,నరాలు,చిన్న పిల్లల వ్యాధులు,స్త్రీల సంబంధిత వ్యాధులు,గుండె జబ్బులు,నేత్ర సంబంధిత వ్యాధులకు సంబంధించి ఆయా వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు 570 మందికి పరీక్షలు నిర్వహించి అవసరార్థులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.ముందుగా ప్రతి ఒక్కరికి బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ లు జనగామ,ఆబాద్, మిలీనియం,సూర్య,బి భాయిస్, కింగ్స్ ఐ.ఎం. ఏ,రెడ్ క్రాస్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోయిన జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి లయన్స్ క్లబ్ లను అభినందిస్తూ కార్యక్రమం విజయవంతం కావాలని సందేశము పంపారు.గౌరవ అతిథులుగా పాల్గొన్న జనగామ జిల్లా ప్రైవేట్ ఆస్పత్రిల అసోషియేషన్ అధ్యక్షులు డా . లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ శిబిరంలో పాల్గొని సేవలందించిన యువ వైద్యులను అభినందించారు.పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత నిర్వహించిన శిబిరంలో పలు రకాల వైద్య నిపుణులు పాల్గొని సేవలందించడం,వారే స్వయంగా మందులు తేవడం లయన్స్ క్లబ్ లకు స్ఫూర్తి అని, గతంలో కూడా ఐఎంఏ,రెడ్ క్రాస్ సంస్థలతో కలిసి పనిచేశామని గుర్తు చేశారు.ఐఎంఏ జనగామ అధ్యక్షుడు డాక్టర్ ఏ.శ్రీనివాసు,కల్నల్ డా.మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండడం గురించి వివరించారు.ఈ శిబిరంలో పాల్గొని వైద్య సహకారం అందించిన వారిలో డా.కల్నల్ మాచర్ల బిక్షపతి,డా.జె బాలాజీ,డా. వి.కోటిరెడ్డి,డా.డి.లింగమూర్తి,డా. పి.నాగేశ్వర రావు,డా.కె.రంజిత్ కుమార్,డా.యు.ప్రవీణ్ కుమార్,డా.ప్రీతి దయాల్,డా.డి. స్వప్న,డా.యు.లక్ష్మి,డా.సిహెచ్ కనకరాజు,డా.రంగు కార్తీక్,డా.పి కృష్ణచైతన్య,డా.ఏ.శివకుమార్,డా. డి.శివశంకర్,డా.సంతోషి నేరెళ్ళ, డా.చందా కావ్య ఉన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ లు చందుపట్ల రవీందర్ రెడ్డి,కలువల భాస్కర్ రెడ్డి,శిబిరం కోఆర్డినేటర్ లు కదిరే రాజశేఖర్ రెడ్డి,కృష్ణ జీవన్ బజాజ్,శ్రీరామ్ శ్రీనివాస్,పబ్బా చంద్రశేఖర్,జోన్ చైర్మన్ లు పజ్జూరు జయహరి,శ్రీభాష్యాం రఘు తదితరులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్బుల అధ్యక్షులు సంజీవరెడ్డి,డా.పి.నాగేశ్వరరావు, గాదే నర్సింలు,నల్ల యాదగిరి,డా.డి.శివ శంకరరావు,కె.రంజిత్ కుమార్, ఏకశిల పబ్లిక్ స్కూల్ ఏ.ఓ.రామకృష్ణ శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు.తొలుత లయన్ అల్లాడి ప్రభాకర్ రావు పతాక వందనం పటించారు.శిబిరం ఇన్చార్జి డా.రంజిత్ కుమార్ స్వాగతం తెలుపగా చివరన నల్ల యాదగిరి వందన సమర్పణ చేశారు.













# గుబులు రేపుతున్న ప్రభుత్వ వైఖరి.

**బడా బాబుల సంగతేంటంటూ నిలదీత**

**అనర్హులను ఎంపిక చేసిన అధికారులపైనా చర్యలుంటాయా?**






**మన సాక్షి గొంతుక /జులై 14/రంగారెడ్డి జిల్లా బ్యూరో**

గత బీఆరెస్ ప్రభుత్వంలో సంక్షేమ,అభివృద్ధి పథకాల అమలులో జరిగిన అక్రమాల నిగ్గు తేల్చేందుకు విచారణ కమిషన్ల ఏర్పాటుతో ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అనూహ్యంగా పథకాల లబ్ధిదారుల నుంచి కూడా రికవరీ చర్యలకు పూనుకుంటున్న తీరు హాట్ టాపిక్‌గా మారింది..తాజాగా వ్యవసాయేతర భూమికి రైతుబంధు సహాయం పొందిన వ్యక్తి నుంచి డబ్బుల రికవరీకి నోటీసులిచ్చిన ప్రభుత్వం,అక్రమంగా ఆసరా పెన్షన్ పొందారంటూ ఒంటరి వృద్ధ మహిళ నుంచి కూడా పెన్షన్ మొత్తాన్ని రికవరీకి ఆదేశించడం సంచలనంగా మారింది..ఘట్‌కేసర్ మండలం పోచారం గ్రామంలో మోత్కుపల్లి యాదగిరిరెడ్డికి సంబంధించి 30ఎకరాల వ్యవసాయ భూమికి 16.80లక్షల రైతుబంధు పంపిణీ కాగా, దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసిన అధికారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద లబ్ధిదారుడికి నోటీసులిచ్చారు.ఇదే తరహాలో రాష్ట్రంలో 12విడతల్లో పంపిణీ జరిగిన 80,458 కోట్ల రైతుబంధులో సాగులో లేని కొండలు,రోడ్లు,లేఅవుట్లు ఉన్న భూములకు 25,672కోట్లు ఇచ్చినట్లుగా అధికార యంత్రాంగం గుర్తించింది.వేలకోట్ల ప్రజాధనం దుర్వినియోగం వివరాలు పరిశీలిస్తే..ఈ లెక్కన అనర్హుల జాబితా చాంతాడంత ఉండనుంది..అందులో బడా లియల్టర్లు,పారిశ్రామికవేత్తలు,ఎమ్మెల్యేలు,ఎంపీలు,మాజీ మంత్రులు సైతం ఉన్నారు. మరి వారందరి నుంచి రైతుబంధు నిధుల రికవరీ సాధ్యమా అంటే అసాధ్యమేనంటున్నారు నిపుణులు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 80ఏళ్ల పక్షపాత వ్యాధిగ్రస్తురాలైన ఒంటరి వృద్ధ మహిళ దాసరి మల్లమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన రూ. 1,72,928లను తిరిగి కట్టాలని అధికారులు నోటీసులిచ్చారు.ఈ వ్యవహారం సైతం రాజకీయంగా దూమారం రేపింది.ప్రతిపక్ష బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇదే అదనుగా ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు.పెన్షన్ 4వేలకు పెంచుతామని చెప్పి ఇచ్చిన పెన్షన్‌ను రికవరీ చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు.అయితే మల్లమ్మ పెన్షన్ రికవరీ వివాదంలో బీఆరెస్ పార్టీ రాజకీయ విమర్శలు చేస్తుందంటూ కాంగ్రెస్ విరుచుకపడుతున్నది.మల్లమ్మ కూతురు ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తూ చనిపోవడంతో డిపెండెంట్ పెన్షన్ అందుతున్నదని,మరో వైపు వృద్ధాప్య పింఛన్ కూడా వస్తున్నదని,అందుకే అధికారులు చర్యలకు ఉపక్రమించారని సమర్థించుకుంటున్నారు.

అనర్హులపై చర్యలుంటే..అధికారులపై ఎందుకుండవు?రైతుబంధు,ఆసరా పెన్షన్ రికవరీ వివాదాల్లో ఇంతకాలం లబ్ధిదారుల అనర్హతను గుర్తించని ప్రభుత్వ అధికారుల పనితీరు చర్చనీయాశంగా మారింది.అనర్హత కారణంగా లబ్ధిదారుల నుంచి ప్రభుత్వ సొమ్ము రికవరీ చేసినప్పుడు అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోరా? అన్నది ఆసక్తికరంగా మారింది..స్థానిక రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాలో స్థానిక అధికారులు విధి లేక అనర్హులను అక్కడక్కడ ఎంపిక చేస్తుంటారు.అయితే రికవరీ వివాదం నేపథ్యంలో అనర్హులైన లబ్ధిదారులపై చర్యలుంటే..అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు ఎందుకుండవన్న ప్రశ్న రేకేత్తుతున్నది.అర్హులైన వారికి కొత్త పెన్షన్లు ఇవ్వమంటే ముప్పుతిప్పలు పెట్టే అధికార గణం..ఇచ్చినవాళ్ళకి రెండు పెన్షన్లు ఇచ్చిన తీరుపై చర్యలెందుకు తీసుకోరన్న ప్రశ్న ఉత్పన్నమవుతున్నది..లబ్ధిదారుడికి అందిన సొమ్ము రికవరీలో సగం సొమ్మును బాధ్యులైన అధికారుల నుంచి వసూలు చేస్తారా? లేక శాఖాపరమైన చర్యలు తీసుకుంటారా? అన్నది తేలాల్సివుంది.అయితే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో లబ్ధిదారుల నుంచి సొమ్ము రికవరీ వ్యవహారం కందిరీగల తుట్టెను కదిలించడమేనని,ప్రభుత్వానికి అలాంటి రికవరీల ఆలోచన లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.రికవరీ ఇప్పట్లో తెగే లెక్కేనా?ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో అనర్హులైన లబ్ధిదారుల నుంచి సొమ్ము రికవరీ ప్రక్రియ అంత సులభతరం కాదంటున్నారు విశ్లేషకులు.ఇలాంటి చర్యలు ప్రజల మధ్య పరస్పర ఫిర్యాదులకు,తగవులకు కారణమవుతాయన్న వాదన కూడా బలంగానే వినిపిస్తున్నది.రాజకీయంగా తమకు గిట్టని కుటుంబాల లబ్ధిదారులపై ఏదో ఒక అనర్హత అంశం లేవనెత్తి వివాదం సృష్టించే అవకాశాలు ఇప్పటికే సాగుతున్నాయి.అదీగాక రికవరీ చర్యలు నిస్సహాయులు,పేదలు,సామాన్యులకే పరిమితమయ్యే ప్రక్రియ తప్ప సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తుల వరకు వచ్చేసరికి సాధ్యంకాని ప్రహసనంగా మిగిలిపోతుంటుంది.అలాంటప్పుడు ప్రభుత్వ యంత్రాంగం చేసే రికవరీ చర్యలు సమాజంలో తిరుగుబాటుకు ఆజ్యం పోయడంతోపాటు అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోది చేసే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు..దుర్వినియోగమైన, పక్కదారి పట్టిన ప్రభుత్వ సొమ్మును అనర్హులైన లబ్ధిదారుల నుంచి రికవరీ చేయాలంటే పలు ప్రభుత్వ పథకాల్లో అలాంటి లబ్ధిదారుల జాబితా అంతులేని జాబితాను తలపించకతప్పదు,రైతుబంధు,దళిత బంధు,బీసీ బంధు, మైనార్టీ బంధు, గొర్రెల స్కీమ్,గతంలో ఇందిరమ్మ ఇండ్లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఆసరా పెన్షన్లు,తెల్లరేషన్ కార్డులలో లక్షల మంది అనర్హులు ఇప్పటికే ఉన్నారన్న వాదన మొదటి నుంచీ వినిపిస్తునే ఉంది. సంక్షేమ పథకాల వరకే రికవరీ చర్యలు పరిమితం కాకుండా ప్రభుత్వ భూములను అక్రమంగా పొందిన వారి నుంచి, ప్రాజెక్టులు,ప్రభుత్వ ఒప్పందాలలో జరిగిన అవకతవకలకు సంబంధించిన వివాదాల్లో సైతం రికవరీ చర్యలు చేపడితే ప్రజల నుంచి పాలకుల దాకా రికవరీ ప్రక్రియ రానుంది.అలాంటప్పుడు రికవరీ వ్యవహారం జోలికెళ్లి కొరివితో తల గోక్కోవడం ఎందుకన్న వాదన రాజకీయ వర్గాల్లో సాగుతున్నది.రాజకీయం,అధికార సాధన ప్రక్రియ అంతా ఉచిత పథకాలు,సంక్షేమ పథకాల చుట్టే సాగుతున్న మన వ్యవస్థలో రికవరీ వంటి సెల్ఫ్‌గోల్ చర్యలకు పోకుండా అనర్హులను జాబితా నుంచి తొలగించడం.. కొత్త లబ్ధిదారుల ఎంపికలో అనర్హులు ఉండకుండా చూడటమే శరణ్యమంటున్నారు రాజకీయ విశ్లేషకులు.జాగ్రత్త అవినీతి నాయకులు..లంచం కోసం అర్రులు చాచే అధికారులు..ఇక మీదే వంతు మిమ్మల్ని ఎవడు కాపాడలేడు.

## ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్" . "శంకర కంటి హాస్పటల్"ఆధ్వర్యంలోలి**

**ఉచిత కంటి శుక్లముల మెగా వైద్య శిబిరం**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

వినుకొండ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు పుట్టినరోజులిసందర్భంగా వారు స్థాపించిన "శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో. "శంకర కంటి హాస్పటల్" పెదకాకాని జిల్లా నివారణ సంస్థ వారి సహకారంతో లిఉచిత కంటి శుక్లముల మెగా వైద్య శిబిరమును గంగినేని కళ్యాణ మండపం నందు శిబిరాన్ని ప్రారంభించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు,నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబుమాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు,జీవిగారి సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు..








## ముత్యాల పోచమ్మ బోనాలు

**మన సాక్షి గొంతుక/తడ్కల్**

సంగారెడ్డి జిల్లా తడ్కల్ ఆషాడం ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు.ఆదివారం ఆషాడ మాసం పురస్కరించుకొని గ్రామంలో గ్రామ దేవతలకు ముత్యాల పోచమ్మ బోనాల సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మట్టికుండలో నైవేద్యం తీసుకొని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసతుల పూనకాల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ముత్యాల పోచమ్మ, ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.

